క్లుప్తంగా

బాలినేనికి ఎమ్మెల్యే కేపీ ఆహ్వానం


బాలినేనిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ

బేస్తవారిపేట: ఒంగోలులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోమవారం కలిశారు. శుక్రవారం గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో జరిగే వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి రావాలని బాలినేనిని ఆయన ఆహ్వానించారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

గిద్దలూరు రూరల్: మండలంలోని నరవ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామి వారి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు అమ్మవార్లతో భక్తులకు దర్శనమిచ్చారు. గర్భాలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఉత్తమ ల్యాబ్‌టెక్నీషియన్‌గా రామచంద్రారెడ్డి


అవార్డు అందుకుంటున్న రామచంద్రారెడ్డి

మార్కాపురం: మార్కాపురం జిల్లా వైద్యశాలలో ల్యాబ్‌టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కె.రామచంద్రారెడ్డి టీబీ నివారణ దినం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆదివారం రాత్రి ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ ఎయిడ్స్, లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌కుమార్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సహోద్యోగులు అభినందించారు.

టీడీపీ క్షమాపణ చెప్పాలి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ వలంటీర్లను స్లీపర్‌సెల్స్, టెర్రరిస్టులతో పోల్చడం దారుణమని, తక్షణమే వలంటీర్లకు టీడీపీ క్షమాపణ చెప్పాలని గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. కరోనా, ఇతర విపత్తుల సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించింది వలంటీర్లేనన్న విషయం టీడీపీ నాయకులు మరిచినా ప్రజలకు గుర్తుందన్నారు. సంక్షేమ పథకాలను ఠంచనుగా అందించిన వలంటీర్లపై బాధ్యతారాహిత్యంగా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. వారు చేసిన సేవలను అభినందించాల్సిందిపోయి అన్యాయంగా తూలనాడటం టీడీపీ నేతల దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.

పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు

మార్కాపురం: మార్కాపురం డివిజన్‌లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని డీఎస్పీ బాలసుందరరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ జవాన్లతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా అవగాహన కల్పించామన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో గొడవలు జరిగిన గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో పారా మిలిటరీ సిబ్బందితో కవాతు నిర్వహించామని చెప్పారు. ఎన్నికల్లో గొడవలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ డివిజన్‌లోని ఎస్సైలు, సీఐలను ఆదేశించామన్నారు.

అనాథ పిల్లలకు అండగా రజక సంఘం

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురంలో తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలైన ముగ్గురు చిన్నారులకు గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం అండగా నిలిచింది. దాతల సహకారంతో రూ.1.30 లక్షల నగదు ముగ్గురు పిల్లల పేరుతో పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాలను రజక అభివృద్ధి సంఘం అధ్యక్షుడు పాలకవీటి బాలచెన్నయ్య, సభ్యులు సోమవారం అందజేశారు. రామాంజనేయులు, టి.సురేష్, బి. నాగకిరణ్, లక్ష్మీరంగయ్య, కె.రాజు, సి.ఖాదరయ్య, గోపాల్, పాండు, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుంచి సాగర్ నీటి సరఫరా

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ ప్రజలకు మంగళవారం నుంచి సాగర్ నీరు సరఫరా చేస్తున్నట్లు డీఈ సుభానీ సోమవారం తెలిపారు. దూపాడు నుంచి వచ్చే సాగర్ పైపు కేసినేనిపల్లి వద్ద పగిలిపోవడంతో కొద్ది రోజులుగా నీటి సరఫరా నిలిచింది. మరమ్మతులు నిర్వహించామని, మంగళవారం నుంచి ప్రజలకు యథావిధిగా జోన్ల ప్రకారం నీరు సరఫరా చేయనున్నట్లు డీఈ పేర్కొన్నారు.

అవినీతి రహిత పాలన జగనన్నకే సాధ్యం


ఇంటింటా ప్రచారం చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

దర్శి: అవినీతి రహిత పాలన అందించాలన్నా, రైతులందరూ సుభిక్షంగా ఉండాలన్నా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. దర్శి నగర పంచాయతీ పరిధి చింతలపాలెంలో మన ఊరు మన శివన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. హాజరైన బూచేపల్లి కుటుంబానికి పూలమాలలతో హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పథకాలన్నీ నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి రైతులకు రైతు భరోసా కేంద్రాలతో ఎరువుల నుంచి విత్తనాల వరకు అన్ని గ్రామాల్లో అందిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు తన కొడుకు పప్పు మాత్రమే బాగుంటే చాలనుకుంటాడని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర ప్రజలందరూ తన కుటుంబంగా భావించి అందరూ బాగుండాలని పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ మంచి జరిగితేనే ఓటెయ్యండని అడిగే దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు లేకే మూడు పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఎన్నికలకు వచ్చారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను నమ్ముకుని ఎన్నికలకు వెళ్తుంటే చంద్రబాబు పొత్తు పార్టీలను నమ్ముకుని ఎన్నికలకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎన్ని పార్టీలతో వచ్చినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175కి 175 సీట్లు గెలుపొందడం ఖాయమని బూచేపల్లి స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కాపు నేస్తం, అమ్మఒడి, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో పథకాలు మహిళల ఖాతాలకు నేరుగా అందించిన గొప్ప సీఎం వైఎస్ జగన్ అన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేశారన్నారు. వ్యవసాయ విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి మునలయ్య, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మేడం మోహన్‌రెడ్డి, సోము కృష్ణారెడ్డి, కర్ణా బ్రహ్మానందరెడ్డి, కర్ణా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీటీసీ కుమారుడి వివాహానికి ప్రముఖుల హాజరు


వివాహ వేడుకలో చెవిరెడ్డి, వెంకాయమ్మ, అన్నా రాంబాబు

మార్కాపురంరూరల్: మార్కాపురం జెడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి కుమారుడు రమేష్‌రెడ్డి వివాహం ఆదివారం రాత్రి తూర్పుపల్లి గ్రామంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులు అన్నా వెంకట రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

జగనన్నకు మెండుగా ప్రజా దీవెనలు


వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

● ప్రజలకు చేసిన మంచిని వివరిద్దాం..
● రెండోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఖాయం
● ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్: ప్రజలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ మార్కాపురం అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని 31వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గడిచిన 58 నెలల్లో సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజల దీవెనలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. టీడీపీ కూటమి అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, కౌన్సిలర్లు షేక్ నాగూర్‌వలి, డాక్టర్ చప్పిల్లి కనకదుర్గ, నాగ అరుణ, సిరాజ్, నగేష్, కొత్త కృష్ణ, యం శ్రీనివాసులు, కరీం బాషా, కరీముల్లా, ఎం శ్రీనివాసులు, భాను, ఏఎంసీ వైస్ చైర్మన్ మురళీ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు బాలసుబ్బారావు, బత్తుల సుబ్బారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ షేక్షావలి, కోఆప్షన్ మెంబరు అమీరుల్లాఖాన్, సుంకయ్య, కాటమయ్య, కరీంబాషా, మౌలాలీ, రోజ్‌లిడియా, పోరుమామిళ్ల విజయలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా, సుబ్బారెడ్డి, డాక్టర్ సత్తార్, సతీష్, దుర్గ, రజని, గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కంటకుడు చంద్రబాబు


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి

● వైఎస్సార్ సీపీ వై.పాలెం అభ్యర్థి తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న రాష్ట్రాభివృద్ధిని చూసి చంద్రబాబునాయుడు ఓర్వలేక పోతున్నాడని, టీడీపీ ప్రభుత్వ కాలంలో ప్రజల మేలు కోసం చేసిన ఒక్క అభివృద్ధిని కూడా ఆయన చెప్పలేక పోతున్నాడని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పెద్దదోర్నాల, పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాలకు చెందిన 40 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. టీడీపీ సానుభూతి పరులకు చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెద్దదోర్నాల మండలం రామచంద్రకోట గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతి పరులు వెన్నా కాశిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, కాశీశ్వరరెడ్డి, గురవయ్య, రావూరి ఏబు, వి.వెంకటరెడ్డి, యర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడుకు చెందిన టీడీపీ సానుభూతి పరులు గార్లపాటి రమేష్, మందా సుబ్బరాయుడు, ఎం.దేవదాసు, పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామానికి చెందిన కొమ్ము గోపి, మరియబాబు, ఏసోబు, వెంకటయ్య, త్రిపురయ్య, పిచ్చయ్య, జాన్‌బాబు, బందెల వెంకటేశ్వర్లు, మాచర్ల ఏసోబు, లక్ష్మయ్య, కొమ్ము దేవయ్య, గురవయ్య, వెంకటయ్య, పోలయ్య, ఆర్.ఉమ్మడివరం గ్రామానికి చెందిన ముటుకూరి మల్లికార్జున, గాలయ్య, ఒంటేరు వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రేమ, దయకు ప్రతీక రంజాన్


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా, షంషేర్ తదితరులు

మార్కాపురం: ప్రేమ, దయకు ప్రతీక రంజాన్ మాసమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి 12వ వార్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ షేక్షావలి తదితరులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన బూచేపల్లి

దర్శి: పట్టణంలోని కురిచేడు రోడ్డులో షేక్ కరిముల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వారికి ముస్లింలు ఘన స్వాగతం పలికారు. వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలు అందరికీ భోజనం వడ్డించి తమ అభిమానం చాటుకున్నారు.


వడ్డిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

అన్ని వర్గాల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

● వైఎస్సార్ సీపీ వై.పాలెం అభ్యర్థి తాటిపర్తి


మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని వారికి అవసరమైన పథకాలు అమలు పరిచారని వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో జరిగిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా పేద వర్గాలను అభివృద్ధి పరచడమే కాకుండా రాజకీయాల్లో సామాజిక న్యాయం పాటించారని పేర్కొన్నారు. మాదిక సామాజికవర్గంతో పాటు మాల సామాజిక వర్గానికి కూడా ఆయన పెద్దపీట వేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రంలో రాజకీయ పరంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల్లో ఉన్న వివిధ పదవుల్లో 51 మంది మాలలు కొనసాగారని, భవిష్యత్తులో కూడా అంతకు మించి కొనసాగుతారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ తలరాతలు మార్చిన నాయకుడిని రాష్ట్ర ప్రజలు వదులుకునేందుకు సిద్ధంగా లేరని, తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న కసితో ఉన్నారని వివరించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకు రావాలని, వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తాటిపర్తి హామీ ఇచ్చారు. సమ్మేళనంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు చప్పిడి వెంకయ్య, నాయకులు బొమ్మాజి బాలచెన్నయ్య, మెడబలిమి రాజశేఖరరావు, ఎలిశెల కోటేశ్వరరావు, బొందలపాటి కొండయ్య పాల్గొన్నారు.

మంచిని జీర్ణించుకోలేని పచ్చ కూటమి

యర్రగొండపాలెం: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మంచినీ జీర్ణించుకోలేక పోతోందని, వలంటీర్ల సేవలను కూడా అభాసుపాల్జేస్తోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ వలంటీర్లను ఉగ్రవాదులంటూ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు, జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులు వలంటీర్లపై విషం కక్కిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, టీడీపీ వారు పన్నిన ఈ విషపు పన్నాగాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. వలంటీర్ వ్యవస్థ లేకపోతే.. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో పేదలు పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద గంటలకొద్దీ ఎండల్లో నిలబడి ప్రాణాలు వదలిన వారు ఉన్నారని చంద్రశేఖర్ గుర్తు చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు సయ్యద్ జబీవుల్లా, దోమకాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, పల్లె సరళ కుమారి పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించండి

● పార్టీ నేతలకు ఎమ్మెల్యే అన్నా సూచన


ఎమ్మెల్యే అన్నా రాంబాబును సన్మానిస్తున్న నాయకులు

మార్కాపురం: జగనన్న ఆశీస్సులే తన బలమని వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. మార్కాపురం మండలంలోని మొద్దులపల్లి గ్రామ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేస్తామని చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, ఓట్లు అభ్యర్థించాలని దిశానిర్దేశం చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డితో ఎమ్మెల్యే చర్చించారు. అనంతరం మొద్దులపల్లి గ్రామ నాయకుడు చెన్నయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గుంటక సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు.

జగనన్నను తిరిగి సీఎం చేసుకుందాం


ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని అర్బన్ కాలనీ, సుంకమ్మ వీధి, వీరన్నబావి వీధుల్లో ఆమె సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. కౌన్సిలర్లు దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, నాసరి సుభాషిణి, ఎమ్మెల్యే సోదరీలు పద్మ, అరుణ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నాసరి శ్రీను, దేమా శ్రీరాములు యాదవ్, షేక్ మస్తాన్‌వలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, గర్రె వెంకట సుబ్బారావు, అనసూయమ్మ పాల్గొన్నారు.

రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్

కొమరోలు: సరైన ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలకుపైగా నగదు తీసుకెళ్తుంటే ఆ నగదును సీజ్ చేస్తామని గిద్దలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి స్పష్టం చేశారు. మండలంలోని అల్లినగరం చెక్‌పోస్టును ఆదివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లినగరంలోని 2 పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ టీమ్ సభ్యులు చెక్‌పోస్టుల వద్ద నిఘా ఉంటారని, 3 బృందాలు ఏర్పడి 15 మంది 24 గంటలూ పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. నియోజకవర్గంలో 284 పోలింగ్ స్టేషన్లు ఉండగా 56 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లుగా గుర్తించామని, వాటిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరావు, ఎస్సై మధుసూదనరావు పాల్గొన్నారు.


వాహన పత్రాలను తనిఖీ చేస్తున్న రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి

మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి


వృద్ధురాలితో తాటిపర్తి, వెన్నా

పెద్దారవీడు: దేశ రాజకీయాల్లో ఇప్పటి వరకు మీకు మంచి జరుగుంటేనే తమ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండలంలో తోకపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో మా ఊరికి మా చంద్రన్న ఎన్నికల ప్రచారం సోమవారం రాత్రి నిర్వహించారు. తొలుత సమర్థ సద్గురు నరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ గుంపుగా వచ్చినా ప్రజల ఆశీర్వాదంతో 2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాయ మాటలు చెప్పడానికి ప్రజల ముందుకు వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కలిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి జగనన్నకు అండగా నిలవాలన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా తామంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలతో ఆనందంగా ఉంటున్నామని, వైఎస్సార్ సీపీకి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మహిళలు చెబుతుండటంతో చాలా సంతోషంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, మండల కన్వీనర్లు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, గంటా రమణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి, ఉప సర్పంచ్ మేకల మురళీకృష్ణ, దొర్నాల ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, గుడ్డెపోగు రమేష్, బెజవాడ అదాం, మూల రమణారెడ్డి, పాలగిరి రామాంజనేయరెడ్డి, అంగిరేకుల ఆదినారాయణ, ఎంపీటీసీలు ఉప్పలపాటి భాగ్యరేఖ, దుదెకుల పకీరయ్య, నాయకులు నరాల రామచంద్రయాదవ్, మేకల కాశయ్య, సొంటి వెంకటేశ్వరరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దుద్దెల వెంకటరెడ్డి, కాసు వెంకటరెడ్డి, ఉప్పలపాటి పెద్దకాశయ్య, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 45 కుటుంబాలు


టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: పట్టణంలోని 15వ వార్డుకు చెందిన టీడీపీ సానుభూతిపరులు వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో సోమవారం రాత్రి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రాంబాబు వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్ పడుతున్న తపన, సంక్షేమ పాలన నచ్చి టీడీపీని వీడుతున్నట్లు చెప్పారు. అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్పీ యాదవ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరం కలిసి విజయం సాధిద్దాం


కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

దొనకొండ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసి పని చేసి విజయం సాధిద్దాం.. పల్లెల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసి విజయం సాధిద్దామన్నారు. తొలుత గ్రామాల వారీగా కార్యకర్తలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తాను ఉన్నానంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఎవరైనా ఏ సమయంలోనైనా తమకు తెలియజేస్తే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాయని, సైనికులుగా పని చేసి పార్టీకి అండగా నిలబడదామన్నారు. ఎన్నికలైన తర్వాత గ్రామాల్లో పర్యటించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని కార్యకర్తలకు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి భరోసా ఇచ్చారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళ, బుధ, గురువారాల్లో నిర్వహిస్తారని గ్రామస్తులు సోమవారం తెలిపారు. గురువారం అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.